చెంచి పరిశోధన

# వింత భూకంపం

టి. వి. శంకరమ్

[అంతకుడు లేని హత్య—మనోవైజ్ఞానిక భూకంపాలు—బట్టల సాయిబుల్లా—డిటెక్టివును తన్నిన క్లయింటు—ఘోర మిష్టరీ!]

రెండో ఫారం తెలుగు మేష్టరులాగా జగత్ప్రఖ్యాత డిటెక్టివు కేయాన్ బల్లమీద కాళ్లు పెట్టుకుని కుర్చీలో వెన్నికిలా పడుకుని, బడేఖాన్ లాగా మినార్ సిగిరెట్టు దమ్ములాగి కప్పుకేసి పొగ చిమ్ముతున్నాడు. కేయాన్ "సెక్రటరీ" చెంచి టైపుమెషీన్ వాయిస్తున్నది. కేయాన్ అసిస్టెంటు భద్రం గొంతుకూచుని గోళ్లు గిల్లుకుంటున్నాడు.

కేయాన్ ఆఫీసు తీసుకుని ఏడాది అయింది. ఒక్క "క్లయింటు" వచ్చిన పాపాన పోలేదు.



"చెంచీ, టీ!" అన్నాడు కేయాన్. చెంచి మేడమీదినించి కిందికి దూకింది.

"గురో, ఈ డిటెక్టివు మనకి అచ్చిరాటం లేదు. కూరగాయలంగడి పెట్టుకుందాం," అన్నాడు భద్రం.

చెంచి టీ తీసుకొచ్చి బల్లమీద పెట్టింది. ఎవరోవచ్చి కేయాన్ కెదురుగా కూర్చున్నారు. "మిమ్మల్ని ఎవరూ ఎరగరు. అందుచేత ఈకేసు మీరే పట్టాలి, నాపేరు సర్. నా భార్య చచ్చిపోయింది. ఒకరోజు పొద్దున గదిలోకివెళ్ళి గడియ వేసుకుని చావుకేక పెట్టింది. వంటమనిషీ, తోట మనిషీ తలుపు పడగొట్టి లోపలికి వచ్చి చూస్తే చచ్చిపోయి ఉంది. మెడకి మఫ్లర్ బిగించిఉంది."

"ఎవరి మఫ్లర్?" అన్నాడు కేయాన్. అతని బుర్ర అప్పుడే తిరిగిపోతున్నది.

"నాదే, కాని నాకు ఎలిబీ ఉంది. నేను ఇంకోచోటున్నాను."

'భద్రం?"

"గురో?"

"ఎలిబీ అంటే ఏంటి?"

"అదే,గురో అదుంటే అంతకుడనటానికివీల్లేదు."

"మీకు అదే ఉందా, సర్? తగ్గాం. వంట మనిషి? తోటవాడు?"

"వంట మనిషికి వంటింట్లో ఎలిబీ ఉంది. తోట మనిషికి తోటలో ఎలిబీ ఉంది... అసలు నా భార్య చచ్చిన గది తలుపు లోపల గడియేసుంది."

"హత్యాశ్చర్యం! వాండ్రుఫుల్!" అన్నాడు కేయాన్ ఆనందంతో చేతులు ఆడిస్తూ. "మీ ఆవిడకి రెండు మొగుళ్లున్నారా?"

కేయాన్ను సర్ డొక్కలో తన్ని. "అటువంటి దేమీ లేదండీ!" అన్నాడు విచారంగా.

కేయాన్ బాధగా మొహంపెట్టి, "లేరని ఎట్లా చెప్పగల్లరూ?" అన్నాడు.

కేయాన్ని రెండో డొక్కలో తన్ని, "ఉంటే నాకు తెలీకుండా ఉంటుందాండీ?" అన్నాడు కంట తడి పెడుతూ.

కేయాన్కూడా కంట తడిపెడుతూ, "మీ భార్య పేరేమిటన్నారూ?" అని అడిగాడు.

"పద్మావతండీ!"

"పద్మావతి వయసెంత!"

సర్ కేయాన్ మెడమీద ఒక్కటిచ్చుకుని, "పద్మావతి గారనండి. ఆవిడకి సరిగా పాతికండీ!" అన్నాడు.

"మీరెప్పుడు పెళ్ళి చేసుకున్నారండీ?"

"అయిదేళ్ళయిందండీ!"

"అప్పుడావిడ వయసెంతా?"

"ఇరవై అయిదులో అయిదుపోతే ఇరవయ్యండీ!"

"ఓ మీకు లెక్కలుకూడా వచ్చే! పెళ్ళి ఎక్కడయిందీ?"

"బర్మాలోనండీ!"

"ఓయాస్! మీ కేస్ తీసుకుంటాను, సార్. ఫీజు పారేయించండి."

సర్ చెక్కు రాసి చించి ఇచ్చాడు. దానిమీది సున్నాలుచూసి కేయాస్ మూర్ఛపోయాడు. "చెంచీ! ఇది తీసుకుపోయి సిగిరెట్టు కొట్టులో మార్చి నాలుగు పెట్టెలు మినార్ సిగరెట్లు పట్టుకురా! నేను దూరప్రయాణం వెళుతున్నాను," అన్నాడతను లేస్తూ. చెంచికిందికి దూకింది.

"ఇంకో విషయం మీరు చెప్పాలి, సార్. మా ఆవిడ చచ్చేముందు గుడ్డల సాయిబోకడు వచ్చి ఏవో బట్టలు చూపించి వెళ్ళాడు, సార్!" అన్నాడు సర్.

"అది కథలో ఇప్పుడు రాదులే. బర్మాలో మీ ఆవిడ బంధువు లెవరూ?' అన్నాడు కేయాస్.

"మేనత్త!"

సర్ వెళ్ళాక కేయాస్ మినార్ సిగరెట్టు ఘాటుగా ఊపిరి తిత్తుల్లోకి పీలుస్తూ; "భద్రం, ప్రయాణం. చెంచీ, నువు టైపు కొడుతూ ఉండు. చిల్లర ఏదీ? ఇందులో పదివేలు నువ్వుంచుకుని మిగతా పదివేలూ ఇట్లా ఇచ్చెయ్యి," అన్నాడు.

"ఎలికాపటరు తీద్దునా, గురో?" అన్నాడు భద్రం.

"తియ్యి" అన్నాడు కేయాస్.

తరవాత కాస్సేపటికి హెలికోప్టర్ రయ్యిన బర్మాకేసి దూసుకు పోతోంది. "ఆ ఆవు లాదు గల్లే ఏంటి, భద్రం?" అని అడిగాడు కేయాస్.

"అది బరమాగాదా, గురో?" అన్నాడు భద్రం. "అహాహాహాయ్! నీ ఎదాన బండబడ! నిన్ను మాదిగాడు గొయ్య!" అని హెలికోప్టర్ను అదిలిస్తూ.

"మంచి చోటుగా చూసి దింపు!" అన్నాడు కేయాస్.

హెలికోప్టర్ను ఒక చెట్టుకు కట్టేసి ఇద్దరూ హోటలుకు వెళ్ళారు.

"రండి! మీరు వచ్చినందుకు చాలా సంతోషం" అన్నాడు హోటలు మేనేజరు.

"పద్మావతి తెలుసా?" అన్నాడు కేయాస్ సూటిగా చూస్తూ.

తెలీకం పదిహేడేళ్ళ అయిదు నెల్ల మూడు రోజుల క్రితం ఈ హోటలుకు వాళ్ళ నాన్నతో వచ్చిన అమ్మాయేగా?" అన్నాడు మేనేజరు.

"పద్మావతి కొకనాన్న ఉన్నాడని నాకు తెలీదింకా. తప్పదుకుండాలివ్వకు. పద్మావతి మేనత్త ఎక్కడుంటుంది?"

"మొగలాయీ దర్బారులో ఇరవయ్యొకటెంబరిల్లు!"

"థాంక్స్ యూ!"

హెలికోప్టర్ రయ్యిన మొగలాయీ దర్బారు ఇరవయ్యొకటెంబరుకు దూసుకుపోయింది.

"రండి! మీరు వచ్చినందుకు చాలా ఆనందగా ఉంది. నేను నిజంగా మేనత్తను కాను. వాళ్ళ నాన్న నన్ను పెంచమని మిడ్లాండ్ బ్యాంకుమీద ఇరవై వేలరూపాయలకు 2 బీ 95468712 02002 చెక్కిచ్చాడు. అందుకని!" అన్నది యాభైఏళ్ళ యువతి. "అప్పుడు పద్మావతికి అయిదేళ్లు కాదు. పాతికేళ్లు ఇప్పుడు పద్మావతికి యాభైఏళ్లు కులాసాగా ఉందాండీ?"

"చచ్చిపోయింది. ఆవిడ హత్య మీరుగాని చెయ్యలేదుగదా?"

"నాకు ఎలిబీ ఉందండీ!"

"అది నీకూ ఉందీ!...భద్రం. మిడ్లాండ్ బాంకుకు పోనీ!"

రయ్యిన దూసుకు పోయింది.

"రాండి, దయచెయ్యండి. మీరు వచ్చినందుకు చాలా సంతోషం," అన్నాడు బ్యాంకు ఏజెంటు.

"మీకు పద్మావతి తండ్రి తెలుసా?"

"బెంగుళూరు నించి వచ్చినాయనేనా?"

"భద్రం, బెంగుళూరు పోనీ!"

'అహాహాహా హై! నిన్ను మాదిగాడు గొయ్య!" అన్నాడు భద్రం. హెలికోప్టర్ రయ్యిన దూసుకు పోతున్నది.

"ఆ తెల్లగా కనపడేదేంటి, భద్రం."

"అది బెంగుళూరే, గురో!"

"బ్రేకెయ్యి!"

"హోయ్! హోయ్! ఆగశా!"

హెలికోప్టర్ నిలిచిపోయింది. అందులోంచి దూకి కేయాస్ బోర్లాపడి లేచాడు.

"రండా! దయచెయ్యండా! మీ దర్శన దక్షి బహావాద సంతోష," అన్నాడు చెప్పుల ఫాక్టరీ మేనేజరు.

"పద్మావతి తండ్రి—"

"నాకు తెలీదు, సార్. మేస్త్రీ—"

కేయూన్ మేస్త్రీ ఇంటికి వెళ్ళాడు. బయటి అరుగుమీద పిల్లవాడికి పాలిచ్చే ముప్పైమూడేళ్ళ మూడుమాసాల మూడురోజుల వయస్సుగల స్త్రీకేసి మూడునిమిషాలు కన్నార్పకుండా చూశాడు. లోపలికివెళ్ళి ఎదురుగా కూచున్నాడు.

"పద్మావతి తండ్రి—"

"నాకు తెలీదండీ. ఆ పిల్ల మైసూరులో హాస్టల్లో ఉండేది. మా అమ్మాయితో కలిసి ఆడుకునేది."

"మీఅమ్మాయితో ఇప్పుడు మాట్లాడకూడదు ఇంకా చాలా పేజీలు గడవాలి."

కేయూన్ బయటికొచ్చి, "భద్రం, మైసూరు దూసుకుపో!" అన్నాడు.

మైసూరు స్కూలు ప్రిన్సిపాలు ఎదురుగా కూచుని కేయూన్ సిగిరెట్టు ముట్టించి దమ్ము లాగాడు. ప్రిన్సిపాలు సిగిరెట్టు లాగేసి అవతల పారేశాడు.

"సరేఅయితే పద్మావతి," అన్నాడుకేయూన్.

"పద్మావతి! జబ్బుచేసినమాట అబద్ధం. కడుపయింది అయిదోనెల. వేసవి సెలవలయి రాగానే కనుక్కున్నాం. కడుపు చేసిందెవరని మగపిల్లల్నందర్నీ అడిగాం. మేంకాదంటే మేంకాదన్నారు. అయితే బెంగుళూరులోనే ఎవరో చేసిఉండాలనుకున్నాం," అన్నాడు ప్రిన్సిపాల్.

కేయూన్బుర్ర అయోమయంగాఉంది. బయటికొచ్చి, "భద్రం, బెంగుళూరు దూసుకుపో!"

"చల్, బేటా!" అంటూ భద్రం హెలికాప్టర్ని అదిలించాడు.

మళ్ళీ మేస్త్రీ ఇల్లు. పాలిచ్చే ఆడమనిషి.

"నీకు పద్మావతి తెలుసా?"

"బాగా తెలుసండీ. ఆడుకునే వాళ్ళం."

"రంకు మొగుళ్ళున్నారా?"

"ఛీ! ఛీ! అటువంటిది కాదండీ. అసలు ప్రేమంటే ఏమిటో తెలీదండీ. ఒకసారి నేనూ పద్మావతీ అట్టా వెళ్ళాం. ఇద్దరు అత్తరు సాయిబులు కనిపించి మమ్మల్ని వాళ్ళ గుడిసెకు తీసికెళ్ళారు. ఏదో తాగటానికిచ్చారు. ఘాటుగా ఉందిగాని తాగితే మంచి ఉషారుగా ఉంది. తరవాత మమ్మల్ని వాళ్ళేదో చేశారు. ఆనందంగా ఇంటికొచ్చేశాం."

కేయూన్ మెదడులో దీపారాధన వెలుగుతున్నది. నూనె కెరటాలు మెదడుని అటూఇటూ తాకుతున్నాయి.

"భద్రం, మద్రాసు దూసుకుపో!"

హెలికాప్టర్ దిగంగానే కేయూన్ అంతా కలయచూసి, "మళ్ళా సదాప్రసాదంకు వచ్చినట్టున్నామే!" అన్నాడు.

"అవును, గురో!" అన్నాడు భద్రం.

"భద్రం, మనకో కాన్పుల ఆస్పత్రి కావాలి. ఏదో ఒకటి కోరుకో."

భద్రం కళ్ళు మూసుకుని వేలుపెట్టాడు. అక్కడికి వెళ్ళారు.

డాక్టరు మోహాత్మీ పకపక నవ్వి, "ఇవాళే ఒకమ్మాయికి పురుడొచ్చింది. మీకు కావాలంటే నాతో రండి," అన్నది.

కేయూన్ ఆత్రుతగా లేచి లోపలికి వెళ్ళాడు.

"నేను బీచిలో ఒకమ్మాయిని చూశాను. ఇద్దరం కాస్సేపు ప్రేమించుకున్నాం. ఇంకా పెళ్ళికాకుండానే మా ప్రేమకు పురుడు అడ్డుతగిలింది" అన్నాడు కేయూన్.

"పద్మావతి సరిగ్గా ఈపనే చేసింది. పిల్లవాడు పుట్టాడు సాయిబు మొహం. పద్మావతిమీద దయదలిచి పిల్లవాణ్ణి ఒక బీడీ వర్తకుడికి ఇచ్చేశాను. అంతే పద్మావతి అంతా మరిచిపోయింది" అన్నది డాక్టరు.

"అంతా?" అన్నాను కేయూన్.

"మొత్తం!"

"హాశ్చర్యం! హాత్యాశ్చర్యం!" అంటూ కేయూన్ ఎనిమిది, తొమ్మిది భావాలతో బయటికి నడిచాడు.

డాక్టరుగారు ఖాళీగా ఉన్నాడు. కేయూన్ ఎదురుగా కూచుని మినార్ అంటించి లాగి వదిలాడు.

'మీకేం రోగం?' ' అని శ్రద్ధగా అడిగాడు డాక్టరు.

"భూకంపాలను గురించి మీకేం తెలుసు?" అన్నాడు కేయాన్. డాక్టరు చెప్పాడు.

"అబ్బా!" అన్నాడు కేయాన్.

"షాక్!" అన్నాడు డాక్టరు.

"అబ్బా!" అన్నాడు కేయాన్.

"అంతా పోతుంది. పద్మావతి కేమయింది? అంతా పోయింది. మొత్తం! షాక్! మెదడులో భూకంపం! నేను వెళ్ళేప్పటికి గాంగళిపురుగు! వచ్చేప్పటికి అంతలోనే సీతాకోకచిలుక!"

కేయాన్ బయటికి ఉరికాడు. బీడీవర్తకుడి యింటికి దూసుకుపోయాడు. మార్వాడీ సేఠ్ ఉన్నాడు.

"బీడీ వర్తకు డెక్కడ?" అని అడిగాడు కేయాన్.

'సినిమా థ్యాటర్లో యిచారించి చూడండి!"

సినిమా థియేటర్లో అడిగితే సినిమాతార ఇల్లు విచారించమన్నారు.

సినిమాతారకోసం వెళితే చచ్చిపోయి ఉంది.

"గురో, కొత్త కేసు!" అన్నాడు భద్రం.

"ఎవరు మీరు?"అన్నాడు సినిమాతార తండ్రి.

"బీడీ సాయిబులం—కాదు బీడీ వర్తకుడి ఇల్లు కావాలి," అన్నాడు కేయాన్.

"ఢిల్లీ!"

"భద్రం, చలో ఢిల్లీ!"

హెలికేప్టర్ రయ్యిన దూసుకుపోయింది.

ఇంపీరియలిస్టు హోటల్.

"అలోవ్!" అన్నాడు కేయాన్ రిసీవరు ఎత్తి.

"అలోవ్!" అన్నది ఆడగొంతు.

"అలోవ్!"

"అది విన్నా! తరవాత చెప్పు!"

"బీడీసాయిబు—"

"ఆస్పత్రిలో."

"థాంక్స్ యూ!"

బీడీసాయిబు మంచంమీద పడుకున్నాడు. కేయాన్ ఎదురుగా కూచుని మీనార్ ముట్టించి దమ్ము ఊపిరి తిత్తుల్లోకి లాగాడు.

"మీరు పెంచుకున్న అబ్బాయి—"

"అర్ఫనేజ్—అంటే అనాథ శిశు శరణాలయం."

కేయాన్ అర్ఫనేజ్ కి దూసుకుపోయి "సెక్రట్రీ" ముందు దూకాడు.

"మీరేనా సెక్రట్రీ?"

"అవును."

"బీడీసాయిబు పెంపుడుకొడుకు."

"ఇక్కడ లేడు. ఇంజనీరింగ్ కంపెనీ."

ఇంజనీరింగ్ కంపెనీ, మేనేజరు.

"దావూద్ గోపాల్ తెలుసా?"

"తెలుసు."

"ఉన్నాడా?"

"లేడు. బట్టలషాపు."

బట్టలషాపు మేనేజరు.

"దావూద్ గోపాల్ తెలుసా?"

"తెలుసు."

"ఉన్నాడా?"

"లేడు."

"ఎందుకు లేడూ?"

"మూటేసుకుని ఊళ్లు తిరగబోయాడు."

"వాళ్లిల్లు?"

మేనేజరు చెప్పాడు.

దావూద్ గోపాలం ఇంట్లోనే ఉన్నాడు.

"నేను డిటెక్టివు కేయాన్ను."

దావూద్ గోపాల్ భయపడుతూ, "నేను పద్మావతిని చంపలేదండీ!" అన్నాడు.

"నాకా సంగతి మొదటినించీ తెలుసు. నువేం భయపడకు."

కేయాన్ ఇంటికి తిరిగొచ్చాడు.

"ఇప్పుడంతా తెల్లగా ఉంది!" అన్నాడు చెంచీతో.

చెంచీ పరిగెత్తుకుంటూ వచ్చి ప్రేమ ఆపుకోలేక అతనిమీద పడింది.

"చెంచీ, సర్ నన్ను ట్రంకు చేశాడా?"

"రోజుకు 30సార్లు చొప్పున 10 రోజులకూ మూడొందలసార్లు చేశాడు."

"వొండ్రఫుల్! వొండ్రఫుల్!"

టెలిఫోన్ మూడొందలొకటోసారి మోగింది.

"అలోవ్!"

"ఈ కొసని సర్. ఏమయింది?"

(తరువాయి 44 వ పేజీలో)

వాళ్ళడుగుతూ రెండుచేతుల నిండా రూపాయికి ఎనిమిదీ ఆరూ చొప్పున వచ్చే ఖరీదైన తళతళా మెరిసిపోయే గాజులు చక్కగా వేయించుకుంది. తనని గాబట్టి సలహా అడుగుతోందని వాళ్ళింకా హుషారుగా ఏరి చూపారు రకరకాల గాజులు.

చక్కగాలేచి గాజుల మలారానికి శ్రద్ధగా బుద్ధిమంతురాలిలాగా నమస్కారం చేసింది. "పచ్చగా పసుపు కుంకంతో సిరిసంపదలతో పది కాలాలు వర్ధిల్లు" అంటున్న గాజులసెట్టి ఆశీస్సులు అందుకుని మహారాణిలా, రాజహంసిలా ఠీవిగా నడచి వెళ్ళిపోబోయింది. గాజులాయన గాభరా పడిపోయి డబ్బో అంటూ చుట్టూరా చూశాడు. "అదుగో ఉన్నారుగా యిందరు! వారినే అడుగు" అంటూనే బైటికి నడిచింది. ఇంతమందిలో ఎవరి నడగాలో తెలియక కంగారుపడ్డాడు. అంతకంటే తెల్లబోయింది విద్యార్థి బృందం—

"అదేమిటి ముత్యాలూ? నువ్వు గాజులేయించుకుని మమ్మల్నివ్వమనట మేమిటీ!" అన్నాడా రూముగల విద్యార్థి.

"ఏంటండీ? పెద్ద కులమోరు—యింతసేటబద్ధ మాడతరు? పెతిరోజూ గాజులేయించుకో గాజులేయించుకో-పూలెట్టుకో మేమిత్తాములే డబ్బు—అని వేదించి చివరకి వేయించుకునేపాలికి యిలా గంటరు-అంత సేతకానోరు ముందెందుకనా లంట?"

అని మొహంఇంతలాచేసుకుని కళ్ళెర్రచేసి గద్దించింది.

"ఆహా...అన్నామే అనుకో సరదాకి—కాక పోయినా సెలాఖరుగదా మాదగ్గిర యిప్పుడే ముంటాయి చెప్పు?...నాలుగు రూపాయలదాకా చేశావే బిల్లు! మేమంతాకలిసి చందా వేసుకున్నా అంత చేరదే...! మా తల్లిగా! యిప్పటికెలాగో నీవేయిద్దూ డబోచ్చాక యిస్తాంలేనీకు." అన్నాడు బ్రతిమాలుతూ ఓ యోధుడు తెంపుచేసి.

"అదేమోనబ్బా! మీరు ఏశేరివేయించినవేగా నాకేం? అంతాకలిసి ఎట్టాయిస్తరో యివ్వండి—నా దగ్గిరమాత్రం ఏడుంది?" అంటూ చేతులవంక తృప్తిగా గర్వంగా చూసుకుంటూ గాజుల గలగలలతో నిష్క్రమించింది.

చందాలు పోగుచేయడంలో చేయి దిరిగిన ఓ యువకుడు బయలుదేరాడు మిగిలిన గదుల్లోకి.

"కామ్రేడ్స్—మన పెరల్ గాజులేయించుకుందిరా. మీ దగ్గరేమయినా చిల్లరడబ్బులుంటే బైటపెట్టండి..." అంటూ తిరిగి తిరిగి పర్సులన్నీ గాలించి రెండున్ముప్పావలా పోగుచేసేసరికి గంట పట్టింది. గాజులబత్తుడు ఆ డబ్బు తీసుకుని మిగిలిన రూపాయి పావలాకీ నాలుగు రోజులాగవలసిందని గొణుక్కుంటూ బైటికి వచ్చాడు. అప్పుడే తడికతీసి గుడిసెలోకెళ్ళిన ముత్యాలు "సీ!—ఏం మగాళ్ళు" అనుకుంది అసహ్యంగా. ★

---

(38-వ పేజీ తరువాయి)

"అంతా తెల్లగా అయింది."

"నేను రానా?"

"వొద్దు నేనే వస్తా."

కేయాన్ బట్టలు మార్చుకుని వెళ్ళాడు.

"తోటవాడా?"

"అయ్!"

"ఇప్పుడు చెప్పు, పద్మావతి చావకముందు ఏం చేసింది?"

"బట్టలసాయబు దగ్గిర పదిరూపాయలు బట్టలు కొని, యాభై రూపాయలిచ్చిందయ్!"

"అప్పుడు నువేమన్నావ్? జ్ఞాపకం ఉందా?"

"అయ్! ఈ బట్టలబ్బి సాయిబల్లే ఉన్నాడన్నానై!"

"ఆమాట అన్నావ్?"

"అయ్!"

కేయాన్ బుర్ర గిర్రున తిరిగింది. సాయిబు! అగ్నిపర్వతం! ఫటాఫట్! కేయాన్ పరిశోధన ముగిసింది!

"ఏమయింది?" అంటూ వచ్చాడు సర్.

"ఏం కాలేదు. పద్మావతి ఆత్మహత్య చేసుకుంది!"

"ఇన్నిరోజులూ తిరిగి ఇదేనా నువు కనుక్కున్నది?"

"అయ్—అంటే నా ఉద్దేశం, అంతేనండి!"

"ఇందుకేనా అంత డబ్బు నీబొందన పోసింది?" అంటూ సర్ సర్రున తుపాకీ తీసి కేయాన్ గుండెలోకి సూటిగా ఆరుగుళ్ళు పేల్చాడు.

సరిగా ఆదేసమయాన చెంచి, కేయాన్ విడిచిన చొక్కా జేబులు పరిశోధన చేస్తున్నది. ★